

గోదావరికి పెరుగుతున్న వరద

పోలవరం నుండి 2,65,924 క్యూసెక్కుల జలాలు విడుదల

ప్రజాశక్తి - పోలవరం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద జలాలకుతోడు గోదావరి ఉప నదులు మంజీర, శబరి, సీలేరు, ప్రవర, ఇంద్రావతి నదులు ఉప్పొంగడంతో గోదావరికి వరద తాకిడి పెరిగింది. ప్రాజెక్టులోకి అదనంగా వస్తున్న 2,65,924 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 28.550 మీటర్లు, స్పిల్వే దిగువన 18.545 మీటర్లు, ఎగువ కాపర్ డ్యామ్ ఎగువన 28.750 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్ దిగువన 18.100 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యామ్‌ల మధ్య 15.970 మీటర్లు నీటిమట్టం నమోదైంది.

అభివృద్ధి, సంక్షేమంతో సుపరిపాలన

ఏలూరులో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారధి

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన: మంత్రి

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న మంత్రి, ఎంఎల్ఎలు, జెడ్‌పి ఛైర్‌పర్సన్, కలెక్టర్, ఎస్‌పి, జెసి, అధికారులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మంత్రి కొలుసు పార్థసారధి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్రాలు అందించిన మహనీయులను, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు సిఎం చంద్రబాబు అంకురార్పణ చేశారన్నారు. రాష్ట్రానికి జీవనాడైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో పి-4 కార్యక్రమం ద్వారా వెనుకబడిన కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 75,871 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించగా, ఇప్పటి వరకు 68,268 కుటుంబాలను 7,675 మార్గదర్శకులు దత్తత తీసుకున్నారన్నారు. అన్నదాతా సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద 1,60,968 రైతు కుటుంబాలకు రూ.107.58 కోట్లు పెట్టుబడి సాయంగా రైతులకు విడుదల చేశామన్నారు.

కౌలురైతులకు రూ.143 కోట్లు రుణాలు అందజేత

జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో 65,147 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు అందించామన్నారు ఇంతవరకు 23,274 మంది కౌలు రైతులకు రూ.143 కోట్లు రుణాలను బ్యాంకుల ద్వారా అందించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 49,168 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు అందించామన్నారు. 2024 ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసిన అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకుగాను 5,891 మంది రైతులకు రూ.7.02 కోట్లు పంట నష్టపరిహారాన్ని అందించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖ ద్వారా వివిధ పథకాల కింద 15,583 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన సాగును అభివృద్ధి చేశామన్నారు. బిందు, తుంపర సేద్యం ద్వారా ఇప్పటి వరకు 6,223 మంది రైతులకు రూ.29.80 కోట్లు అందించామన్నారు. జల వనరుల శాఖ ద్వారా ఒఅండ్ఎం యాక్షన్ ప్లాన్‌లో రూ.9.11 కోట్లతో కాలువలు, డ్రెయిన్లలో తూడు తొలగించామన్నారు. జపాన్ బ్యాంకు ఆర్థిక సహకారంతో తమ్మిలేరు ప్రాజెక్ట్ ఆధునికీకరణకు రూ.16 కోట్లతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాలువ పనులు 93 శాతం పూర్తి చేయడమే కాకుండా కృష్ణా డెల్టా ఆయకట్టును సంరక్షించేందుకు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 442 టిఎంసిల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించామన్నారు. జిల్లాలో రూ.258 కోట్లతో 158 రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి, ఇంత వరకు 129 పనులు పూర్తి చేశామన్నారు. కొత్తగా రూ.69 కోట్లతో 40 రోడ్ల మరమ్మతు పనులు చేపడుతున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన, ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకంలో నిరుపేదలకు 1,02,237 ఇళ్లను రూ.1840 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. లేఅవుట్లలో స్థలాల మెరక, రహదారులు, విద్యుత్, కల్వర్టుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను రూ.44.74 కోట్లతో పూర్తి చేశామన్నారు. మూడు కిలోవాట్ల వరకు సోలార్ ప్యానళ్లకు రూ.78 వేలు వరకు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. జిల్లాలో ఇంతవరకు 2,604 మంది వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో ఐదు మోడల్ సోలార్ గ్రామాలను గుర్తించామన్నారు. ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లిలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 115 ఎకరాల్లో 750 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో 2,982 మంది ఆక్వా రైతులకు రూ.52 కోట్లు విద్యుత్ రాయితీ అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదల వైద్య అవసరాల కోసం రూ.400 కోట్లు అందించామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు, స్త్రీ నిధి పథకం కింద రుణాలు, హాస్టళ్ల అభివృద్ధి, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఇప్పటి వరకు 38,909 ఫిర్యాదులు నమోదవ్వగా, వాటిలో ఇప్పటి వరకూ 35,997 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఎంఎల్ఎలు బడేటి రాధాకృష్ణయ్య (ఏలూరు), చింతమనేని ప్రభాకర్ (దెందులూరు), జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పార్థసారధి

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

వివిధ శాఖలకు సంబంధించి ప్రదర్శించిన శకటాలు అందరినీ ఆకర్షించాయి. వ్యవసాయ, ఉద్యాన, ఐసిడిఎస్ శకటాలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చాయి. వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు అవార్డుల ప్రదానం చేశారు.



కలెక్టరేట్‌లో సెల్యూట్ చేస్తున్న కలెక్టర్, జెసి

సమన్వయ కృషితో జిల్లా సమగ్రాభివృద్ధి సాధిద్దాం

కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు: సమన్వయ కృషితో జిల్లా సమగ్రాభివృద్ధి సాధిద్దామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడుకుంటూ ఆ మహా పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రతిఒక్కరూ దేశసమగ్రత, సమైక్యతలకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఎం.ముక్కంటి, కలెక్టరేట్ ఎఒ నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మంత్రి పార్థసారధి

రైట్.. రైట్..!

ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారధి, ఎంపీ, ఎంఎల్ఎలు

స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. ఏలూరులో మంత్రి కొలుసు పార్థసారధి, ఎంఎల్ఎలు, జంగారెడ్డిగూడెంలో ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తదితరులు ఉచిత బస్సులను ప్రారంభించారు. అయితే ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందని ప్రజాప్రతినిధులు, నేతలు ప్రచారం సాగించిన సంగతి తెలిసిందే. దీంతో శుక్రవారం ఉదయం బస్సు ఎక్కిన పలువురు మహిళలు, ప్రధానంగా వృద్ధులు ఉచితంగా అంటూ కండక్టర్లను ప్రశ్నించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో ఉచిత బస్సు పథకం ప్రారంభానికి సిద్ధం చేసేందుకు కొన్ని బస్సులను డిపోలకు పరిమితం చేయడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. ఏదేమైనా 15న లాంఛనంగా ప్రారంభిస్తామని, 16 నుంచి ఉచితంగా ప్రయాణించొచ్చని ముందుగానే ప్రకటించి ఉంటే బాగుండేదని పలువురు మహిళలు వ్యాఖ్యానించారు.

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల పక్షపాతి అని, అందుకే ఎలాంటి నిబంధనలు లేకుండా కేవలం ఒక్క ఆధార్ కార్డుతో రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించే అవకాశం మహిళలకు కల్పించారని గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత బస్సు పథకం ప్రారంభించినట్లు తెలిపారు. విజయవాడ జోన్ పరిధిలో 1875 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం ఉందన్నారు. ముఖ్యఅతిథి మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం పెట్టాలనుకున్నప్పుడు ముందుగా జిల్లా వరకే పరిమితం చేయాలనుకున్నారని, యువ నేత లోకేష్ రాష్ట్రమంతా అమలు చేయాలని సూచించడంతో మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం కల్పించినట్లు వివరించారు. ఈ ఒక్క నెలలోనే మూడు పథకాలను ప్రారంభించడం సాధారణ విషయం కాదన్నారు. 20 లక్షల మంది యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి అనేక కంపెనీలు, పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 177 బస్సులు 63 రూట్లలో ఉచిత బస్సు సౌకర్యం ఉందన్నారు. జిల్లాలోని 10 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చన్నారు. మహిళలతో మర్యాదగా ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆర్‌టిసి సిబ్బంది ప్రవర్తించేలా ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఆర్‌టిసి బస్సులు తిరిగిన కొన్ని రూట్లలో సర్వీసులు నిలుపుదల చేశారని, ఆ రూట్లలో ప్రస్తుతం ఆటో సర్వీసులు నడుస్తున్నాయని, ఇప్పుడు ఉచిత బస్సుల వల్ల ఆటో సర్వీసులు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పాత సర్వీసులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్, ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు, చింతలపూడి ఎంఎల్ఎ రోషన్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్‌కె.షబ్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో ఎంపీ..

జంగారెడ్డిగూడెం: స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే స్త్రీశక్తి పేరిట ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, ఆర్‌టిసి డిపో మేనేజర్, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు ఏజెన్సీలో ఎంపీ, సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్‌బ్రిట్టాస్ పర్యటన

ప్రజాశక్తి - జీలుగుమిల్లి



రాజ్యసభ ఎంపీ, సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్‌బ్రిట్టాస్ ఈ నెల 16న జిల్లాలోని పోలవరం నిర్వాసిత కాలనీలు, గిరిజన ప్రాంతాల్లో పర్యటించనున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురై జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లోని పునరావాస కాలనీల్లో ఉంటున్న నిర్వాసితుల సమస్యలు తెలుసుకునేందుకు జాన్‌బ్రిట్టాస్ పర్యటించనున్నారని, ఈ పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో కారం బోడెమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాన్‌బ్రిట్టాస్ నిర్వాసిత కాలనీల్లో సమస్యలు, పునరావాసం, ఎల్‌టిఆర్ భూసమస్యలను పరిశీలిస్తారని తెలిపారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం చేరుకుని, అక్కడ ఆర్అండ్ఆర్ భూముల పరిశీలిస్తారని, అనంతరం రెడ్డిగణపవరం సెంటర్లో సభలో పాల్గొంటారని చెప్పారు. సాయంత్రం నాలుగు గంటలకు జీలుగుమిల్లి మండలంలోని టేకూరు కాలనీ సందర్శిస్తారని, అక్కడ పరిసర గ్రామాల నిర్వాసిత కాలనీల ప్రజానీకంతోపాటు పరిసర గ్రామాల ఎల్‌టిఆర్ భూములు సాగు చేస్తున్న గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారని వివరించారు. అనంతరం సభలో మాట్లాడతారని తెలిపారు. అనంతరం కుక్కునూరు మీదుగా భద్రాచలం వెళ్తారని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎంపీ బ్రిట్టాస్‌తోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, బి.బలరాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, నేతలు సిరిబత్తుల సీతారామయ్య, కారం దుర్గ, శంకురుడు, నాగేంద్ర, బోడెమ్మ, కన్నమ్మ పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విషాదం

జెండా స్తంభానికి విద్యుత్ ప్రవహించి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉంగుటూరు

స్వాతంత్ర దినోత్సవం రోజు పెదవెల్లమిల్లిలో అపశృతి చోటుచేసుకుని ఒకరు మృతి చెందారు. ఉంగుటూరు మండలం పెదవెల్లమిల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయిని లక్ష్మీరాణి ఆధ్వర్యంలో ఎస్ఎంసి ఛైర్మన్ ఎగురవేశారు. అనంతర సాయంత్రం 5 గంటలకు జెండాను అవనతం చేసి ఇనుప రాడ్‌ను పక్కన పెట్టేందుకు ఆ పాఠశాలలోని స్వీపర్ భర్త ఉసురుమర్తి భీమరాజు (42) వెళ్లాడు. ఈ క్రమంలో జెండా ఎగురవేయడానికి వినియోగించిన ఇనుప రాడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో భీమరాజు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విఆర్ఒ సురేష్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భీమరాజు మృతిపట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు.



మృతుడు భీమరాజు

సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి సిపిఎం వినతి

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం బృందం ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించింది. శుక్రవారం మండలంలో పర్యటించిన ఎంపీని సిపిఎం నేతలు కలిసి సమస్యలు విన్నవించారు. మండలంలో ప్రధాన సమస్యలైన రహదారులు, అల్లూరి సీతారామరాజు నగర్‌లో ఇళ్ల స్థలాల వద్ద కరెంటు, తాగునీరు వంటి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు గుడెల్లి వెంకట్రావు కోరారు. మండలంలో గత 40 సంవత్సరాలుగా పేరుకుపోయిన రోడ్ల సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఎర్రకాల్వ గట్టు పరిష్కరించి ఆరువేల ఎకరాల భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ వారం రోజుల్లో ఎఎస్ఆర్ నగర్ కరెంటు సమస్య పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి, నేతలు మడకం కుమారి, కలపాల గాంధీ, బొడ్డు గంగాభవాని, బొడ్డుల దుర్గమ్మ పాల్గొన్నారు.



సమస్యలు వివరిస్తున్న మహిళలు

నేడు అంగన్వాడీల జిల్లా మహాసభ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 9వ మహాసభ స్థానిక రోటరీ క్లబ్‌లో ఈ నెల 16వ తేదీ శనివారం నాడు నిర్వ హించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.సుజాత, పి.భారతి, జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు విమల, నాయకులు విజయ, లక్ష్మీదేవి తెలిపారు. అంగన్వాడీల సమస్యలపై నిరంతరం పని చేస్తున్న యూనియన్ మహాసభ మూడేళ్లకు ఒకసారి నిర్వహిస్తారని తెలిపారు. 9వ మహాసభ జంగారెడ్డి గూడెంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మహాస భకు ముఖ్యఅతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్ హాజరవుతా రన్నారు. ఈ మహాసభలో అంగన్వాడీలు ఎదుర్కొం టున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఎన్నికల ముందు సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి 16 మాసాలు గడిచినా వాటి ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్‌ల పేరుతో, ఎఫ్ఆర్ఎస్ పేరుతో అంగన్వాడీలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహాసభలో పలు అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

సంక్షేమ పథకాల అమలుకు కృషి

ఎంపీ పుట్టా మహేష్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి జీలుగుమిల్లి నుంచి మక్కినవారిగూడెం వరకు రూ.3 కోట్ల నిధులతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఎంఎల్ఎ చిర్రి బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం.శ్రీనివాస్, టిడిపి, జనసేన మండలాధ్యక్షులు ఎస్.సాయి, రాము, సాంబ, నేతలు జి.రవి, శ్రీను, సోమసుంధరం పాల్గొన్నారు.

కారు ఢీకొని టైల్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి దుర్మరణం

ఇటీవల ఇక్కడే రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - ఉంగుటూరు

జాతీయ రహదారిపై కైకరం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో టైల్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి దుర్మరణం పాలయ్యాడు. భీమడోలు మండలం ఎంఎంపురానికి చెందిన బుర్ల మహేష్‌కుమార్ నారాయణపురం జాన్సన్ ప్రిజమ్ టైల్స్ పరిశ్రమలో ఉద్యోగి. ఈ క్రమంలో శుక్రవారం డ్యూటీకి ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరి నారాయణపురం వస్తుండగా కైకరం వద్ద భీమడోలు నుంచి తణుకు వైపు వెళ్లే కారు బైక్‌ను వెనుక నుంచి ఢీకొంది. అనంతరం ఆ కారు పంట బోదెలోకి దూసుకుపోయింది. మహేష్‌కుమార్ (38) తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. చేబ్రోలు ఎస్ఐ మామిడాల సూర్యభగవాన్ సంఘటనా స్థలిని పరిశీలించారు. పోలీసులు, హైవే సిబ్బంది కారులో వారిని బయటకు తీసి రక్షించారు. మృతుని భార్య ప్రియాంక ప్రయివేటు టీచర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరు కుమారులు అఖిల్, వెంకట్ నాలుగు, మూడు తరగతులు చదువుతున్నారు. పిల్లల చదువుల కోసం భార్యాభర్తలు ఇరువురు కష్టపడుతుండగా మహేష్ మృతితో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో మహేష్ సహచర ఉద్యోగులు పలువురు మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ నెల ఐదో తేదీన కైకరానికి చెందిన రైతు, వ్యవసాయకూలీలను అంబులెన్సు ఢీకొన్న ఘటనలో వారు ఇరువురు మృతి చెందిన ఘటన మరువక ముందే మళ్లీ అదే ప్రాంతంలో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం.



సంఘటనా స్థలంలో మహేష్ మృతదేహం (ఇన్‌సెట్లో ఫైల్‌ఫోటో)

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

సిఐటియు మండల మహాసభలో వక్తలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ డిమాండ్ చేశారు. సిఐటియు మండల మహాసభ స్థానిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించారు. తొలుత సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు ఎ.మురళి, బి.ఫణివర్ధిని అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథి ఆర్‌విఎస్.నారాయణ మాట్లాడుతూ రూ.లక్షల కోట్లను బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్న ప్రభుత్వాలు చాలీచాలని జీతాలతో బతుకులు గడుపుతున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి వెనుకాడుతున్నాయని విమర్శించారు. కార్మిక కుటుంబం బతకాలంటే కనీస వేతనం రూ.26 వేలు ఉండాలన్నారు. స్వాతంత్రానికి పూర్వం, తర్వాత కార్మికులు సాధించుకున్న హక్కులను మార్చివేసి యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి టి.మాణిక్యం మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లను ప్రభుత్వాలు మోసగిస్తున్నాయని, ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీమ్ వర్కర్లపై పని భారం పెంచుతున్నారు తప్ప కనీస వేతనాలు అమలు చేయడానికి ప్రభుత్వాలు సిద్ధపడటం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం, తెగనమ్మే పనిలో కేంద్రం బిజీగా ఉందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి.వెంకట్రావు మాట్లాడుతూ కార్మికవర్గ పోరాటాలకు తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కన్వీనర్‌గా అనుమోలు మురళీ, కో కన్వీనర్లుగా ఎస్‌డి.ఖాదర్, వై.విజయలక్ష్మి, సభ్యులుగా ఎస్.ఝాన్సీ, బి.అచ్చాలమ్మ, ఎన్.జ్యోతి ఎన్నికయ్యారు.



అభివాదం చేస్తున్న నూతన కమిటీ

రైతులకు ఉపయోగకరంగా సీతానగరం సొసైటీ


చింతలపూడి ఎంఎల్ఎ రోషన్‌కుమార్


బాధ్యతలు స్వీకరిస్తున్న సొసైటీ కార్యవర్గం

ప్రజాశక్తి - చింతలపూడి

సీతానగరం సొసైటీ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ అన్నారు. సీతానగరం సొసైటీ ఛైర్ పర్సన్‌గా ఆది ధర్మరావు, పర్సన్‌గా వినోద్ కుమార్, వీరాస్వామి ఎంఎల్ఎ సమక్షంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సీతానగరం సొసైటీ లాభాల్లో ఉందన్నారు. ఇంకా లాభాల్లోకి తీసుకురావాలని తెలిపారు. రైతులకు అవసరమైన పెట్టుబడులకు రుణాలు ఇచ్చి సకాలంలో వసూలు చేయాలన్నారు. రైతులకు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సొసైటీ ఛైర్మన్ ధర్మరావు మాట్లాడుతూ తనపై ఎంఎల్ఎ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని రైతులకు సకాలంలో రుణాలు ఇస్తూ, సొసైటీని అభివృద్ధి పథంలోకి తీసుకొస్తానని తెలిపారు. అనంతరం రైతులు కలపకొండ రాంబాబు రూ.ఐదు లక్షలు, వీరాస్వామి రూ.లక్ష, పోల్ రాజు రూ.25 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. వారిని ఎంఎల్ఎ అభినందించారు.

జంగంగూడెం సొసైటీ అధ్యక్షునిగా హరిబాబు


బాధ్యతలు స్వీకరిస్తున్న హరిబాబు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

జంగంగూడెం సహకార సంఘం అధ్యక్షునిగా టిడిపి నాయకులు వంకాయల హరిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హరిబాబుతో పాటు పాలకవర్గ సభ్యులుగా వల్లభనేని, పొత్తూరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ పరిధిలోని దేవరగుంట, జంగంగూడెం గ్రామాలకు చెందిన టిడిపి ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు ప్రదర్శన నిర్వహించారు. సొసైటీ అధ్యక్షునిగా ఎంపికైన వంకాయల హరిబాబును, పాలకవర్గ సభ్యులను సర్పంచి పొట్లూరి అంజని, టిడిపి నాయకులు పొట్లూరి అశోక్‌తో పాటు పలువురు అభినందించారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి రూ.లక్ష వితరణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988-89 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి యడ్లపల్లి నాగశ్రీను రూ.లక్ష వితరణ చేశారు. నారాయణపురానికి చెందిన యడ్లపల్లి నాగ శ్రీను ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయులు గడి ఉదయకిశోర్, భౌతిక అవసరాలు నిమిత్తం రూ.లక్ష పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ చిట్టి సందీప్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు తోట పోతురాజుకు అందించారు. దాత యడ్లపల్లి నాగ శ్రీను, ప్రధానోపాధ్యాయులు తోట పోతురాజు కావడం విశేషం.

టిడిపి కార్యకర్త కుటుంబానికి కాపా ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని ముక్కొల్లుపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వంగేటి ప్రతాప్ గత నెల 21వ తేదీన పొటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ కుటుంబానికి టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ ఛైర్మన్ కాపా శ్రీనివాసరావు తన సొంత నిధులతో శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ భవన్‌లో ప్రతాప్ భార్య, ముగ్గురు పిల్లలకు రూ.50 వేల నగదు అందించారు. ప్రతాప్ కుటుంబ పరిస్థితి మంత్రి కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకెళ్లి పిల్లలను హాస్టల్లో చేర్పించి విద్యా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పిహెచ్‌సిని ప్రారంభించాలి

మాజీ ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు మాజీ ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పట్టణంలోని ఎంఆర్ అప్పారావు కాలనీలో శుక్రవారం పర్యటించారు. 2022లో రూ.80 లక్షలతో తాను ఎంఎల్ఎగా ఉండగా పిహెచ్‌సికి శంకుస్థాపన చేశానని, నిర్మాణ పనులు కూడా పూర్తయి సంవత్సరమైనా ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యం కోసం ఎన్నో ప్రయాసలు పడుతున్నారని కాలనీలో నిర్మించిన ఆయుష్మాన్ భారత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. మాజీ ఎంఎల్ఎ మాట్లాడుతూ వైసిపి హయాంలో పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని 220 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి రూ.22 కోట్లతో శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేశామని, దానిని జిల్లా ఆసుపత్రిగా ప్రకటించాలని, డాక్టర్లను కూడా నియమించాలని, ఎంఆర్ అప్పారావు కాలనీలో పిహెచ్‌సిని తక్షణమే ప్రారంభించి డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. త్వరలో కలెక్టర్ దృష్టికి సమస్యను మొత్తం తీసుకెళ్లాలని తెలిపారు.

శ్రీవారి సేవలో మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి ద్వారకాతిరుమల చినవెంకన్నను శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎస్‌ఎన్.మూర్తి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, మండలాధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పురోగతి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలి

ప్రజాశక్తి - భీమడోలు

పురోగతిని సాధించే విధంగా తగు ప్రణాళికలు రూపొందించి, అమలు చేయడంలో గ్రామ పంచాయతీ సహకరించాలని సర్పంచి పి.సునీల్ మార్టిన్ కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి తనూజ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. సభకు గ్రామ సర్పంచి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ రానున్న కాలంలో నిర్దిష్ట లక్ష్యాల సాధనకు తగు ప్రణాళికలు రూపొందించడం, కార్యాచరణ అంశాలను అమలు చేయడం ఎంతో అవసరం అన్నారు. గ్రామసభ నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పునరుత్పత్తి ఇంధన పథకాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. స్వచ్ఛమైన ఇంధన లభ్యత, స్థిరత్వం, సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా గ్రామపంచాయతీలు పనిచేస్తున్నాయన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ఉపయోగించడం అనంతరం రూఫ్ టాప్ సోలార్, సోలార్ పంపు, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ మండల ప్రజలందరికీ అందుబాటులో ఉచిత తాగునీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు. ప్రజల అవసరాల దృష్ట్యా అందరూ గమనించి వారికి ఎటువంటి శుభకార్యాలకు అయినా ఉచిత తాగునీటి ట్యాంకర్‌ను ఉపయోగించుకోవాలని ఎంపిపి కోరారు. ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి ట్యాంకర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఎంపిపి సోదరుడు రామిశెట్టి సహకారంతో ఉచిత తాగునీటి ట్యాంకర్ ప్రజలకు అందుబాటులో ఉండనుందని తెలిపారు. ట్యాంకర్ కోసం 9290555594, 9666597259 సంప్రదించాలని కోరారు.

ప్రహరీ నిర్మాణానికి శ్రీరామకృష్ణ సాయం

ప్రజాశక్తి - ముసునూరు

అంగన్వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ పెద్ద కొల్లి శ్రీరామకృష్ణ సహకరించారు. మండలంలోని వలసపల్లి అంగన్వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కొల్లి శ్రీరామకృష్ణ రూ.1.40 లక్షలతో చేపట్టారు. ఆయన గతంలో అంగన్వాడీ కేంద్రానికి ఉచితంగా సుమారు నాలుగు సెంట్ల స్థలం ఇచ్చారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
పలువురికి ఉత్తమ సేవా పతకాలు, ప్రశంసాపత్రాలు


ఏలూరు సిటీ : జెండా ఆవిష్కరిస్తున్న పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రజాప్రతినిధులకు, విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జెసి ధాత్రిరెడ్డి హాజరయ్యారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 32 మందిని జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఏలూరు అమీనాపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్యక్రమానికి నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ విగ్రహానికి నూలుమాలవేసి నివాళులర్పించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు సిబ్బందికి మేయర్ నూర్జహాన్ పెదబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందించారు.

ఏలూరు స్పోర్ట్స్ : జిల్లా కోర్టు కార్యాలయంలో ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినులు జాతీయ గీతాలను ఆలపించారు.

టి.నరసాపురం : మండలంలోని బొర్రంపాలెం జెడ్‌పి హైస్కూల్లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జెండా వందనం చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జెడ్‌పి ఛైర్ పర్సన్ పద్మశ్రీ, పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు, ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు పాల్గొన్నారు. అనంతరం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మండలంలోని మధ్యాహ్నపువారిగూడెంలో సొసైటీ ఆవరణలో ఛైర్ పర్సన్ అడపా నాగరాజు జెండా ఆవిష్కరించారు. మర్రిగూడెంలో మండల పాస్టర్ల జెఎసి ఆధ్వర్యంలో కె.నిరీక్షణరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.సాయిబాబా జెండా ఆవిష్కరించారు.

ఏలూరు అర్బన్ : యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్ఆర్ పోలిశెట్టి భవనంలో జాతీయ పతాకాన్ని అన్నే వెంకటేశ్వరావు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి జివిఎల్ నరసింహారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్, జిల్లా కోశాధికారి రంగమోహన్, జిల్లా మీడియా కన్వీనర్ ఎండీ జక్రియా, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ పర్వీన్, రాజారామ్, సిఐటియు నాయుకులు పంపన రవికుమార్, ఎం.ఇస్సాక్, తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సర్ సిఆర్.రెడ్డి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 45 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ ఎంబిఎస్‌వి.ప్రసాద్ తెలిపారు.


ఏలూరు స్పోర్ట్స్ : జెండా ఆవిష్కరించిన ప్రధాన న్యాయమూర్తి

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డి గూడెం మున్సిపల్ కార్యాలయంలో జెండా ఛైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ జెండా ఎగురవేశారు. జంగారెడ్డిగూడెం డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి రవిచంద్ర జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట సుభాష్, ఎస్ఐ జబీర్, ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కునూరు : మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, సచివాలయం, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయాచోట్ల జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పిఎస్ ఎన్.నరసింహారావు, తహశీల్దార్ రమేష్ బాబు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దెందులూరు : ఏలూరు మండలం మల్కాపురం (పాలగూడెం) గ్రామంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి నేతల రవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామ కార్మికులకు బట్టలు, పండ్లు అందించారు. జలవనరుల శాఖలోని విజిలెన్స్, ఎంక్వైరీస్, క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ ధవలేశ్వరం పరిధిలో ఉన్న ఏలూరు జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనమండలి మాజీ సభ్యులు, ప్రముఖ సంఘ సేవకులు ఆర్ఎస్ఆర్.మాస్టర్


టి.నరసాపురంలో..

హాజరయ్యారు. ప్రత్యేక ముఖ్య అతిథులుగా విశ్రాంత తహశీల్దార్ గుబ్బల నాగేశ్వరరావు, ప్రముఖ జర్నలిస్ట్ బాలశౌరి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ద్రోణాదుల శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం ఆర్ఎస్ఆర్ మాస్టారును జల వనరుల శాఖాధికారులు, సామాజికవేత్తలు సన్మానించారు. దెందులూరు సిహెచ్‌సిలో జరిగిన వేడుకల్లో దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిహెచ్‌సిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభించారు.

ముసునూరు : ఎందరో వీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర భారత వని అని టిడిపి మండలాధ్యక్షులు గద్దె రఘుబాబు, సర్పంచి కొండేటి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల్లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కొండా దుర్గాభవాని, జెడ్‌పిటిసి సభ్యులు వి.ప్రతాప్, వైస్‌ఎంపిపి కోటగిరి రాజానాయన, సర్పంచి కొండేటి విజయలక్ష్మి, ఉప సర్పంచి తోట శ్రీనివాసరావు, సర్పంచులు గద్దల సుహాసిని మోహనరావు, కండేపు రామగిరిరావు, పులిబళ్ల లక్ష్మీసత్యనారాయణ, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కొండేటి బాబి, మండల ప్రధాన కార్యదర్శి పాకనాటి సీతారాం, నియోజకవర్గ బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క యోహాన్, సొసైటీ ఛైర్మన్లు దేవినేని శ్రీధర్, ఉప్పలపాటి గణేష్, కొల్లి కృష్ణయ్య, బర్మా రమేష్ పాల్గొన్నారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పిన్నిబోయిన సాయికృష్ణకు లెక్కల మాస్టారు గంగుల నాగేశ్వరరావు రూ.రెండు వేలు అందించారు.

చింతలపూడి : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద, చింతలపూడి పిఎసిఎస్ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్, కూటమి నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉన్నమట్ల ఎలిజా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

భీమడోలు : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి.రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి అధికారి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగా, ఎంపిపి కనమాల రామయ్య హాజరయ్యారు. భీమడోలు కోర్టు వద్ద న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి, భీమడోలు టిడిపి కార్యాలయం వద్ద ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పొలసానిపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి షేక్ రహీమా బేగం హసేన పాల్గొన్నారు. గుండుగొలను గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గ్రామం నుంచి అప్పట్లో స్వాతంత్ర సమర పోరాటంలో పాల్గొన్న పదుల సంఖ్యలో ఉన్న సమరవీరుల వారసులు కార్యక్రమాన్ని నిర్వహించారు. గతేడాది పది పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్న విద్యార్థులకు బంగారు, రజిత, కాంస్య పతకాలతో పాటు నగదు పురస్కారాలను దాతల సాయంతో అందించారు. ఉపాధ్యా యులు కొందరు వ్యక్తిగతంగా తాము బోధిం చిన సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులను సాధిం చిన వారికి నగదు పురస్కారాలను అందించారు.


మండవల్లిలో...

నిడమర్రు : నిడమర్రు ప్రజా సంఘాల కార్యాలయంలో, భవనపల్లి గ్రామంలో ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నారపల్లి శ్రావణి, కోన శ్రీనివాసరావు జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గవర సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెలగలేటి మోహన, సిఐటియు నాయకులు కానూరు రాజు, లావేటి సోంబాబు, దండుపాటి బాలాజీ, జోరిగే బాబి, బార్నాల పెద్దిరాజు, కన్నాజి మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.


మండవల్లి : తహశీల్దార్, మండల పరిషత్, విద్య, వ్యవసాయ, విద్యుత్ శాఖ, పోలీస్ స్టేషన్, పంచాయతీ, సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, గాంధీ ఆశ్రమం, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, పలు సంఘాలు, కమిటీ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.


చింతలపూడి : జెండా ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ రోషన్‌కుమార్

స్థానిక గాంధీ సేవాశ్రమం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామ్ దుర్గాప్రసాద్, సర్పంచి మెండ ఝాన్సీ, ఐక్యవేదిక సభ్యులు ఎల్ ఎస్.భాస్కర్‌రావు పాల్గొని మాట్లాడారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలు నిర్వహించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలను, పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధిం చిన విద్యార్థులకు పూర్వపు విద్యార్థులు, ప్రతి క్లాసులో అత్యధిక మార్కు సాధిస్తున్న విద్యార్థులకు కెనరా బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో నగదు బహుమతులను పంపిణీ చేశారు.

నూజివీడు టౌన్ : ఆర్‌జియుకెటి నూజివీడులో ఫిజికల్ డిపార్ట్‌మెంట్ సారథ్యంలో వేడుకలు నిర్వహించారు. నాలుగు ఆంధ్రా గార్ల్స్ బెటాలియన్, 17 ఆంధ్రా బెటాలియన్ గౌరవ వందనంతో ఆర్‌జియుకెటి రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ వేదికకు చేరుకుని జాతీయజెండా ఎగురవేశారు. ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన మండల పరిధిలోని మీర్జాపురం న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థి శ్యామ్‌ప్రకాష్‌కు మీర్జాపురం వాస్తవ్యులు గోళ్ల విజయరాజు, గోళ్ల చిట్టిబాబు రూ.పది వేల నగదు బహుమతి అందించారు.

ముదినేపల్లి : ముదినేపల్లి, గురజ, వడాలి, పెదపాలపర్రు, సింగరాయపాలెం, శ్రీహరిపురం, పెనుమల్లి, సంకర్షణపురం, కోడూరు, చినపాలపర్రు


చింతలపూడిలో...

తదితర గ్రామపంచాయతీ కార్యా లయాల వద్ద సర్పంచులు నిమ్మగడ్డ కైకమ్మ, మరీదు దుర్గశ్రీ, ఎం.సరస్వతి, బోయిన విమల రామరాజు, జె.వెంకటేశ్వరరావు, గంట రాకేష్, పరసా విశ్వేశ్వరరావు, సంకుల వెంకటనాగరాజు, అడుసుమిల్లి లక్ష్మి, మొవ్వ జయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్, ఇండోసాక్సన్ హైస్కూల్ వద్ద ప్రిన్సిపల్ నాగరాజు, ఎంజె.జార్జ్, జల వనరుల శాఖ కార్యాలయం వద్ద ఎఇఇలు కెవివి.సత్యనారాయణ, బి.సిద్ధార్థ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వివిఎస్.వీరభద్రరావు, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ సిహెచ్.రజిత జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ జెండా ఎగరవేసి విద్యార్థులకు నోటు బుక్స్ అందించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ లతీఫ్ పాషా జెండా ఎగురవేశారు. వడాలి హైస్కూల్లో హెచ్‌ఎం ప్రభుదాస్, గురజ-1,, గురజ-2 వడాలి-2 ఎంపిపిఎస్ స్కూల్స్ వద్ద ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. వికాస్ జూనియర్ కళాశాల యాజమాన్యం మనోజ్ హాస్పిటల్‌లోని రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు అందించారు. స్వామ్ ఐటిఐ వద్ద ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ, వడాలి సచివాలయం వద్ద టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు జెండా ఎగరవేశారు. ముదినేపల్లి, గురజ గ్రంథాలయాల వద్ద ఎం.శ్రీదేవి, జి.ఝాన్సీ జెండా ఆవిష్కరించారు. పలు సొసైటీల వద్ద ఆయా సొసైటీల ఛైర్మన్లు జెండా ఆవిష్కరించారు.

జీలుగుమిల్లి : బుట్టాయగూడెం(?)

బర్రింకలపాడు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో, దర్భగూడెం సచివాలయంలో జరిగిన వేడుకల్లో పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు పాల్గొని జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి కోర్స పోసమ్మ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. పశు వైద్య శిబిరంలో ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.సాయిబు చ్చారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఉత్తమ సేవలకు పలువురు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చంద్రావతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

బుట్టాయగూడెం : ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.రాములు నాయక్, అరుంధతి కాలనీ వద్ద మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు జెండాలు ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చలపతిరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కారం శాంతి జెండా ఎగురవేశారు.

వేలేరుపాడు రూరల్ : తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సచివాలయాల్లో, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జెండాలు ఎగురవేశారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో శివకాశిపురం గ్రామానికి చెందిన కుక్కునూరు సత్తిబాబు తన సొంత ఖర్చులతో త్రివర్ణ పతాకం ఎగరవేయడానికి జెండా దిమ్మను, ఇనుప రాడ్డును ఏర్పాటు చేశారు. పాఠశాలకు ఎనిమిది తాగునీటి క్యాన్లు అందించారు. ఆయన హైస్కూల్ ఛైర్మన్ బేతి శ్రీను, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు శాఖమూరి సంజీవులు, హై స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ సెంటర్‌లో జెండా ఎగురవేసి పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.


కలిదిండి : తహశీల్దార్, మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాల వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. కైకలూరు రోడ్డు ఆటో స్టాండ్, భీమవరం రోడ్ స్టాండ్, కోరుకొల్లు స్టాండ్, ప్రధాన సెంటర్‌లో కార్మిక సంఘాల నాయకులు ఎస్.మహంకాళిరావు, జె.మహేష్, అక్బర్, పి.రాజేష్, బాలాజీ, శ్రీను, సూరిబాబు జాతీయ జెండా ఎగురవేశారు. భాస్కరరావుపేట ఆర్‌సిఎం చర్చి వద్ద రెవరెండ్ ఫాధర్ గుంటూరు రాజు, మార్కెట్ యార్డు ఆవరణలో టిడిపి మండలాధ్యక్షులు పోకల జోగిరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి జాతీయ జెండా ఎగురవేశారు. చిన తాడినాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.20 వేల విలువైన రెండు ఇనుప బీరువాలు బహూకరించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.దామోదరం తెలిపారు.

పోలవరం : ప్రెస్‌క్లబ్‌లో, పంచాయతీ, ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్‌లో వేడుకలు నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సోబ్బన రాజశేఖర్ బాబు, సభ్యులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జెవి.సుబ్బారావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ప్రకాష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో బొండాడ వెంకన్నబాబు, నాగేశ్వరరావు, రుద్రపాక శివాజీ, అన్సారీ భాషా, డీలర్ సుబ్బారావు, ఎంఇఒ వెంకట్రావు, డిప్యూటీ ఎంపిడిఒ సుబ్బరాయన్, తదితరులు పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎన్‌విఎస్‌ఎన్.మూర్తి ముందుగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి కళాతోరణం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెం సిఐకు ఉత్తమ సేవా పతకం


చింతలపూడి : ఎక్సైజ్ సిఐకు ప్రశంసాపత్రం


జంగారెడ్డిగూడెం తహశీల్దార్‌కు ప్రశంసాపత్రం

ఉత్తమ సేవలకు పతకాలు, ప్రశంసాపత్రాలు


కుక్కునూరు సిఐకు ప్రశంసాపత్రం


నూజివీడు ఎంపిడిఒకు ప్రశంసాపత్రం


మండవల్లి విఆర్‌ఒకు ప్రశంసాపత్రం

మండవల్లి : మండవల్లి రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందించిన ఇరువురు ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. మండవల్లి రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రేగేశ్వరరావు, పుట్లచెరువు విఆర్ఒ శ్యామలరావు కలెక్టర్ వెట్రిసెల్వి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు.

టి.నరసాపురం : జిల్లా ఉత్తమ పశువైద్యాధికారిగా మండల పశువైద్యాధికారి కె.కోటేశ్వరరావు కలెక్టరేట్‌లో మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నూజివీడు టౌన్ : నూజివీడు ఎంపిడిఒ చెన్న రాఘవేంద్రనాథ్ ఏలూరులో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి పార్థసారధి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మండల ఉద్యాన శాఖాధికారిని ఆర్.హేమ మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. మండల వ్యవసాయాధికారి పి.చెన్నారావు మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

జంగారెడ్డిగూడెం : తహశీల్దార్ స్లీవజోజి మంత్రి కొలుసు పార్థసారధి సమక్షంలో కలెక్టర్ వెట్రిసెల్వి, జెసి ధాత్రిరెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యాలయ సిబ్బంది, విఆర్ఒలు, రేషన్ డీలర్లు తహసిల్దార్‌కు శుభాకాంక్షలు


టి.నరసాపురం పశువైద్యాధికారికి ప్రశంసాపత్రం


నూజివీడు ఎఒకు ప్రశంసాపత్రం


నూజివీడు ఉద్యాన అధికారికి ప్రశంసాపత్రం


మండవల్లి సీనియర్ అసిస్టెంట్‌కు ప్రశంసాపత్రం

తెలిపారు. జంగారెడ్డిగూడెం సిఐ వెంకట సుభాష్ ఉత్తమ సేవా పతకం అందుకున్నారు. ఏలూరులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారధి చేతుల మీదగా ప్రశంసాపత్రం అందుకున్నారు. సిఐ సుభాష్‌ను పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రముఖులు అభినందించారు.

చింతలపూడి : చింతలపూడి స్పెషల్ బ్రాంచ్ డిపార్ట్‌మెంట్‌లో సురేష్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవా పతకం మంత్రి పార్థసారధి చేతుల మీదుగా అందుకున్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్, డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా మంగళగిరిలోని రాష్ట్ర ఎక్సైజ్ ముఖ్య కార్యాలయంలో చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ పి.అశోక్ ప్రశంసాపత్రం అందుకున్నారు. చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ ఖలీల్ ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

కుక్కునూరు : కుక్కునూరు సిఐ ఎం.రమేష్‌బాబు అసాధారణ సేవలకు గుర్తింపుగా ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంత్రి పార్థసారధి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

వేలం ప్రకటన
1వ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) - భీమవరం
E.P.No.24 / 2023 in O.S.No.225 / 2021
Between :
వాది / DHR : యస్.అమ్మిరెడ్డి
ప్రతివాది / JDR : కాటిక భాగ్యవతి
స్థిరాస్థి వేలం ప్రకటన
పై నెంబర్ గల ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని **ది.01-09-2025 సం. తేదీన** పై కోర్టు వారి సమక్షంలో వేలం వేయబడును.
షెడ్యూల్
పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం భీమవరం సబ్ రిజిస్ట్రార్ ఏరియాలోని భీమవరం మున్సిపాలిటీ, ఇంటి నెం.5-1-130 గా గల 72.6 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము (ఆర్.యస్. నెం.364/2పి లో ఎ.0.82 సెంట్లులో ఎ.0.66 సెంట్లులో ఎ.0.59 సెంట్లులో 684.81 చ.గ.లు విస్తీర్ణంగా ఏర్పడిన) నకు **హద్దులు: తూర్పు:** చిట్టూరి నాగ వెంకట లక్ష్మి మరియు ఇతరుల స్థలము-35'4", **దక్షిణం:** ఉల జోషలత గారి స్థలము కొంతమేర, పాపోలు వీర వెంకట సత్యనారాయణ వరప్రసాద్-18'6", **పడమర:** అమ్మకందారునికి చెందిన స్థలము-35'4", **ఉత్తరం:** 10 అడుగులు వెడల్పు ఉమ్మడి నడకదారి-18'6".
అమీనా విలువ = రూ.10,00,000/-
D.H.R. విలువ = రూ.5,00,000/-
మార్కెట్ విలువ = రూ.9,43,800/-
భీమవరం, **మద్దాల హరిశ్చంద్రుడు**
తేది.15-08-2025. అడ్వకేట్, భీమవరం

ఒరిజినల్ దస్తావేజులు పోయినది
తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణ కాపురస్తులు తుల్లిమల్లి సహదేవుడు S/o.ఏసురత్నం అనే నా పేరుతో ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు **నెం.1742/1993రుగా** రిజిస్ట్రి కాబడిన ఒరిజినల్ దస్తావేజులు, మరికొన్ని కాగితములు కలిపి ఒక సంచిలో పెట్టుకుని నిడదవోలు జిరాక్స్ కాపీలు తీయించుకుని తిరిగి మా ఇంటికి వచ్చుచుండగా మార్గం మధ్య నాయొక్క ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి దొరికిన వారు ఈ అడ్రసుకు తెలియచేయగలరు.
తుల్లిమల్లి సహదేవుడు
S/o.ఏసురత్నం, నిడదవోలు, తూ॥గో॥జిల్లా
సెల్. 9441390766

బహిరంగ ప్రకటన
నా క్లయింట్ అయిన శ్రీమతి ముంగర రిషిత, W/o.ముంగర శుభాష్ చంద్రరాజు, శ్రీపర్రు గ్రామం, ఏలూరు జిల్లా తరుపున సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా..
న్లాయింట్ శ్రీమతి ముంగర రిషిత వారి భర్త గారైన ముంగర శుభాష్ చంద్రరాజు పైన గృహహింసా చట్టం ప్రకారం మొబైల్ కోర్టులో మరియు మెయింటినెన్స్ కోసం ఎక్సైజ్ కోర్టులో దావా వేసియున్నారు. మరియు క్రింద తెలుపబడిన షెడ్యూలు ప్రకారం ఆస్థిలో శ్రీమతి ముంగర రిషిత గారికి మరియు వారి పిల్లలకు వాటాలు కలిగివున్నారు. సదరు ఆస్థిపై వీరు సంపూర్ణ హక్కులు కలిగివున్నారు. ఈ క్రింది షెడ్యూలు దాఖలా భూమిని అక్రమంగా అమ్ముటకు ప్రయత్నం చేస్తున్నారని తెలిసినది. ఈ దిగువ ఆస్తిలో నాక్లయింట్ వాటాకు సంబంధించిన ఆస్తిలో ఏ విధమైన ఆర్థిక మరియు ఏ ఇతర లావాదేవీలు చెల్లనేరవనియు అటువంటి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడినవారు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయుచున్నాము.
1. షెడ్యూలు ఆస్తి : కృష్ణాజిల్లా, కైకలూరు సబ్‌రిజిష్టారు, కైకలూరు మండలం, భుజబలపట్నం గ్రామ పంచాయితీ, భూజలపట్నం, చాటకాయ గ్రామం, రి.స.నం.273/2 లో య.1.00 తూర్పు: సైదు వెంకటస్వామి గారి చెరువు భూమి, దక్షిణం: జయ మంగళ వెంకటేశ్వరరావు వగైరాల చెరువు భూమి, పడమర: జయ మంగళ వెంకటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం: పంట కాలువ సదరు పైన తెలిపిన యావత్తు ఆస్థి నందు ఎట్టి వారు అన్యాక్రాంతం చేయరాదని కావున గమనించగలరు.
2. షెడ్యూలు ఆస్తి: కృష్ణా జిల్లా, కైకలూరు, సబ్‌రిజిష్టారు, కైకలూరు మండలం, భుజబలపట్నం గ్రామపంచాయితీ, చాటకాయి గ్రామం, రి.స.నెం. 294/1A, 294/2A, 294/3Aలో య.1.00 సెం. తూర్పు: ముంగర పురుషోత్తమరావు గారి చెరువు భూమి. దక్షిణము : శ్రీ అచలకపిల మహాముని ఆశ్రమము మరియు పంటకాలువ. పడమర: ఘంటసాల రాజశేఖర్ గారి చెరువు భూమి. ఉత్తరం: ముంగర పురుషోత్తమరావు గారి చెరువు భూమి. House Site in the Same R.S.No.2.25 Cents సదరు పైన తెలిపిన యావత్తు ఆస్థి నందు ఎట్టి వారు అన్యాక్రాంతం చేయరాదని కావున గమనించగలరు.
ఏలూరు **బండారు శ్రీలక్ష్మి,** న్యాయవాది,
తేది:14-8-25 సెల్: 8019442114